తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
21 మార్చి 2024
పేజీలు : 08
Follow :






## అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వాహన తనిఖీల్లో బారిగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేపట్టిన కలెక్టర్ హరి చందన దాసరి**




# రమజాన్ మాసంలో ప్రత్యేకంగా చేసే నమాజ్ 'తరావీహ్ నమాజ్..



**ఖమ్మం ఆర్బి, మార్చి 20 (జనంసాక్షి) :** రమజాన్ మాసంలో ప్రత్యేకంగా చేసే నమాజ్ 'తరావీహ్ నమాజ్. లి ఇది ప్రవక్త(స) వారి సున్నత్ అంటే, సంప్రదాయం. రమజాన్ మాసంలో వీలయినంత అధికంగా దైవారాధన, దైవధ్యానం చేయాలనీ, ఈమాసంలో దివ్యఖుర్‌ఆన్ కనీసం ఒకసారి అయినా పూర్తిగా పారాయణం చేయాలని మహనీయులు ముహమ్మద్(స) తెలిపారు.ప్రతిరోజు చేసే ఐదు పూటల నమాజ్లలో ఇషా నమాజ్ చివరిది. తరావీహ్ నమాజ్ను ఇషా నమాజు తరువాత చదవాలి. దీనిని వ్యక్తిగతంగా లేదా సామూహికంగా చేయవచ్చు. అయితే పురు షులు సామూహికంగా మస్జిదులో చెయ్యడం ఎంతో ఉత్తమం. స్త్రీలు తమ ఇండ్లలో చేసుకోవడం మంచిది.

**తరావీహ్ అంటే?**

తరావీహ్ అనేది 'రాహత్' అనే పదం నుంచి వచ్చింది. రాహత్ అంటే విశ్రాంతి అని అర్థం. కాబట్టి ఇది విశ్రాంతి తీసుకొని చేయ వలసిన నమాజ్ అని భావం, తరావీహ్ నమాజ్ను రెండేసి రకాతులు చెయ్యమని ప్రవక్త(స) తెలిపారు.తరావీహ్ నమాజ్ ఎన్ని రకాతులు చేయాలి అనే విషయమై రెండు ఉల్లేఖనాలున్నాయి. ప్రవక్త(స) ఈ నమాజ్ ఎనిమిది రకాతులు చదివినట్లు ఆధారాలు ఉన్నాయి, అలాగే హజ్రత్ ఉమర్ (రజి) ఇంకా ఇతర సహచరుల ద్వారా ప్రవక్త(స) ఇరవై రకాతులు చదివినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో ఎలాంటి సంఘర్షణలకు తావులేదు.దివ్యఖుర్‌ఆన్ అరబీ భాషలో అవతరించింది. దీనిలో 30 అధ్యా యాలు ఉన్నాయి. ఈ ముప్పై అధ్యాయాలను రమజాన్ మాసం లోని తరావీహ్ నమాజ్లో రోజుకు ఒకటి చొప్పున చదవడం జరుగుతుంది. తరావీహ్ నమాజ్ తరువాత ప్రతి రోజు చదివిన అధ్యాయం అర్థాన్ని వీలయిన భాషలో చదవడం లేదా వినడం తప్పకుండా చెయ్యాలి. తద్వారా దివ్యఖుర్‌ఆన్ అర్థం తెలుస్తుంది.ఒక వ్యక్తి తెల్లవారుజాము నాలుగున్నర గంటలకు భోంచేసి సాయంత్రం ఆరున్నర గంటల వరకు అంటే దాదాపు 14 గంటలు ఉపవాస వ్రతాన్ని పాటించి బాగా అలసిపోయి ఉంటాడు. అయినా ఒక ఉపవాసి ఇషా నమాజ్, తరావీహ్ నమాజ్లో లీనమై పోతాడు. దీనికి కారణం మనిషిలో భయభక్తులు ఉండటమే. " ఈ త్యాగనిరతికి గుర్తుగా మహనీయ ప్రవక్త(స) ఇలా తెలిపారు: ప్రళయదినాన తరావీహ్ సమాజ్లో చదివిన లేదా విన్న దివ్య ఖుర్‌ఆన్ అల్లాహ్ ఇలా సిఫారసు చేస్తుంది: 'ప్రభూ! ఫలానా వ్యక్తి తన మధురమైన నిద్రను త్యాగం చేసి నన్ను (దివ్య ఖుర్‌ఆన్ను) చదివాడు. కనుక ప్రభూ! నీవు నా సిఫారసును స్వీకరించి ఇతని పాపాలను క్షమించి స్వర్గంలో ప్రవేశం పజెయ్యి వెంటనే ఆ సిఫారను స్వీకరించబడుతుంది. ఒక విశ్వాసికి ఇంతకంటే పెద్ద వరం ఇంకేమి కావాలి. అందుకే మనమంతా తప్పకుండా తరావీహ్ నమాజ్ ఆచరించే ప్రయత్నం చేయాలి. అప్పుడే మనకు సాఫల్యం దక్కుతుంది. మహాప్రవక్త(స) సహబా రెండేసి రకాతుల చొప్పున తరావీహ్ నమాజ్ చేసేవారు. ప్రతి నాలుగు రకాతుల మిగతా 2లో..






## పల్లె దవాఖాన డాక్టర్స్ ప్రైవేటు దవాఖాన లో వైద్యం

## వృధా అవుతున్న మిషన్ భగీరథ శుద్ధ జలాలు

**పట్టింపులేని సంబంధిత అధికారులు**

**రోజుల తరబడి ఇదే తంతు**

**శుద్ధ జలాలు అందక ఇబ్బంది పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు**



**పెన్ పహాడ్ మార్చి 20 (జనంసాక్షి ) :** గత ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి రాష్ట్రంలోని ప్రజలకు శుద్ధ జలాలు అందించి ఫ్లోరిన్ మహమ్మారిని పంద్రోలడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీరు వృధా అవుతుంది ప్రతిరోజు మిగతా 9లో..


## పునః ప్రతిష్ట మహొత్సవానికి పోటెత్తిన జనం

**జనంతో కిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం**

**వేదమంత్రాలతో మారుమోగుతున్న కోదాడ**

**లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**వేలాది మందికి అన్నదానాలు**



కోదాడ టౌన్ మార్చి 20 ( జనంసాక్షి): కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై పునర్నిర్మించిన కోదండ రామాలయంలో సర్వ దేవతామూర్తుల ప్రాణప్రతిష్ట మహొత్సవం బుధవారం ఘనంగా జరిగింది.ఉదయం 10:02 గంటలకు దేవానంద జీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రాణ ప్రతిష్ట,మహా కుంభా భిషేకం, సంప్రోక్షణ అనంతరం మహా పూర్ణాహుతి,గర్భాలయ ప్రవేశం చేపట్టారు.ఆలయంలో సీతా, లక్ష్మణ, సమేత కోదండ రాముడు,అన్నపూర్ణ సమేత, బోలా లింగేశ్వర స్వామి,శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీకృష్ణుడు, రామానుజా చార్యులు,ఆంజనేయ స్వామి,వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్ట కనుల పండువగా చేశారు. భక్తులు జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ శ్రీరాముడి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పట్టణంలోని నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని అనంతరం స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గత నాలుగు రోజులుగా రామ్మూర్తి మిగతా 2లో..

## అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి..

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**



చింతలపాలెం (జనంసాక్షి) : అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశంలో అటవి పరిరక్షణ కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ చింతలపాలెంలో ఉన్న డిస్-రిజర్వ్ చేయబడిన భూమి,ఫీల్డ్ లో రిజర్వ్ చేయబడిన భూములను గుర్తించి వాటికి సరిహద్దులు పెట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.అటవీ భూములకు హద్దులు లేకపోవడం వలన గ్రామస్తులు అటవీ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని కావున ఫారెస్ట్,రెవెన్యూ,పోలీస్ అధికారులు అటవీ భూముల సంరక్షణ పై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్,రెవెన్యూ,సర్వే అధికారులతో సమావేశం మిగతా

## రమజాన్ మాసంలో ప్రత్యేకంగా చేసే నమాజ్ ‘తరావీహ్ నమాజ్..

తరువాత కాసేపు విశ్రాంతి తీసుకునేవారు. విశ్రాంతి సమయంలో దైవధ్యానం (జిక్ర్)గాని, నఫిల్ నమాజ్ గాని చెయ్యవచ్చు. దైవప్రవక్త(స) కాలంలో మక్కా ప్రజలు కాబా ప్రదక్షిణ చేసేవారు. అలాగే మదీనాలోని ప్రజలు నాలుగు రకాతులు నఫిల్ నమాజ్ చేసేవారు. తరావీహ్ నమాజ్ లో ఎక్కువసేపు ఖియాం అంటే చాలాసేపు నిలబడి ఉండటం సంప్రదాయం (మస్నూన్). అదేవిధంగా దివ్య ఖుర్ఆన్ మెల్లగా, నిబద్ధతతో. ఆగిఆగి పఠించడం కూడా చాలా అవసరం. జమాఅత్ తరావీహ్ నమాజ్ చేసేవారు విత‌ర్ నమాజ్ కూడా జమాఅత్ తో చేయడం ఉత్తమం. అల్లాహ్ మనందరికీ భక్తిశ్రద్ధలతో తరావీహ్ నమాజ్ ను ఆచరించే మహాభాగ్యాన్ని ప్రసాదించుగాక!

## పునః ప్రతిష్ట మహోత్సవానికి పోటెత్తిన జనం

నగర్ లో ఏర్పాటుచేసిన యాగశాలలో ప్రముఖ వేద పండితులు శ్రీ బొర్రా వాసుదేవాచార్యులు వారి శిష్య బృందం చే ఘనంగా నిర్వహించబడ్డాయి. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు మాజీ ఎమ్మెల్యే,బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వేలాది మంది ఆలయ దర్శనానికి రావడంతో ఆలయం జనంతో కిటకిటలాడింది పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ ఎటు చూసినా మహిళలతో పిల్లలతో కిటకిటలాడాయి. ఆధ్యాత్మిక సంద్రంలో కోదాడ పట్నం మునిగి తేలింది. స్వామి వారి దర్శనం అనంతరం పట్టణంలోని నలుమూలల 7 అన్నదాన కేంద్రాలను ఏర్పాటుచేసి మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అన్నదాన కేంద్రాల వద్ద వేలాదిమంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు ఆలయం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉదయం నుండే ఆ రహదారి గుండా వాహనాలను నిలిపివేశారు పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.



## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్

నల్గొండ,మార్చి 20(జనంసాక్షి)
మిర్యాలగూడ పట్టణం వేంకటాద్రి పాలెం లో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వాహన తనిఖీల్లో బారిగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి

**నల్గొండ, మార్చి 20(జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు పర్యవేక్షణలో సీఐ నాగార్జున సాగర్ బీసన్న, ఎస్ఐ సంపత్, హెచ్‌సీ వెంకటేశ్వర్లు,



హెచ్.జి దౌలా గార్లు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా. ఈరోజు తెల్లవారుజామున 4.30 గంటలకు ఒంగోలు మార్కాపూర్ నుంచి హైదరాబాద్ నార్సింగ్ వైపు వెళ్ళే %ూూా 02 శ% 8272 నంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఏటువంటి ఆధారాలు లేని 1450 కిలోల జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్ మరియు వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకుని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని తెలిపారు.

## అటవీ భూమి హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయాలి..

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నిర్వహించి అటవీ రెవెన్యూ ప్రాంతాలను గుర్తించి సరిహద్దులను నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు,ప్రాంతాన్ని గుర్తించడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కృష్ణ నదిలోని మట్టిని అక్రమంగా




తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయాలని అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అటవీ,మైనింగ్,రోడ్డు రవాణా,రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఇట్టి వారిపై అటవీ హక్కుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అలాగే ఎలాంటి పనులు చెల్లించకుండా అనధికారికంగా నడిచే వాహనాలపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట ఆర్డీవో సురేష్ రెడ్డికి కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే,జాయింట్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత,అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,డిటిడబ్ల్యూఓ శంకర్,ఆర్డీవో సురేష్ రెడ్డి,జిల్లా మైనింగ్ అధికారి సుధాకర్ రెడ్డి,చింతలపాలెం మండల తాసిల్దార్ టి సురేందర్ రెడ్డి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

నల్లగొండ బ్యూరో, మార్చ్ 21,(జనంసాక్షి)
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలన,పెయిడ్ న్యూస్ పరిశీలన కై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి .రాజ్యలక్ష్మి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ , మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్ ను బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మీడియా ఛానళ్ళలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎం సి ఎం సి ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రింట్ మీడియాలో ప్రచురితమైన ప్రకటనలను ,అలాగే పెయిడ్ న్యూస్ పరిశీలించేందుకు ఎం సి ఎం సి పనిచేస్తుందని, దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎం సి ఎం సి మెంబర్ సెక్రటరీ ,డి



పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,ఎంసీఎంసీ సభ్యులు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, సీనియర్ జర్నలిస్టు, ఎంసీఎంసీ సభ్యులు సేశాచార్యులు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమారు, ఎంసీఎంసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## పల్లె దవాఖాన డాక్టర్స్ ప్రైవేటు దవాఖాన లో వైద్యం

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మార్చి 20 (జనం సాక్షి) :
తుర్కపల్లి మండలం లోని వీరారెడ్డి పల్లి గ్రామము ధావాఖానలో డ్యూటీ చేయాల్సిన డాక్టర్ తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రైవేట్ నక్షత్ర హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్నారు.. స్థానిక యువకులు నక్షత్ర హాస్పిటల్ లో డ్యూటీ చేస్తున్న డాక్టర్ రాహుల్ వీరారెడ్డి పల్లి గ్రామంలో పల్లె దవాఖాన డ్యూటీ చేయాలి కదా ప్రైవేట్ హాస్పిటల్లో చేస్తున్నారు ఎందుకని ప్రశ్నించగా డాక్టర్ రాహుల్ దురుసుగా ప్రవర్తించాడు నా ఇష్టం వచ్చిన చోటు డ్యూటీ చేసుకుంటా అడగడానికి మీరెవరు అని సమాధానం ఇస్తున్నాడు .పల్లె దవాఖానలు పేదలకు ఎంతో ఉపయుక్తంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసింది కానీ వీరారెడ్డిపల్లి పల్లె దవాఖాన డాక్టర్ మాత్రం అందుకు విరుద్ధంగా ప్రవేట్ ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తూ పేద ప్రజలను గాలికి వదిలిపెట్టారు.. సాధారణంగా గ్రామాల్లో అనారోగ్యానికి గురైతే పల్లె డాక్టర్ని ఆశ్రయిస్తారు. కానీ అక్కడ డ్యూటీ చేయాల్సిన డాక్టర్ రాహుల్ మాత్రం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రవేట్ ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తు ప్రైవేట్‌లో రకరకాల పరీక్షలు, మందుల పేరుతో పెద్ద మొత్తంలో బిల్లులు వేస్తుంటు వేల రూపాయల బిల్లు వసూలు చేస్తున్నారు. పల్లె దవాఖానల్లో ఉచితంగా సేవలు అందిస్తుండటంతో పేదలకు ఆర్థిక భారం తగ్గించాలని లక్ష్యంతో పల్లె దవాఖాన ఏర్పాటు చేశారు..పల్లె దవాఖాన డాక్టర్ రాహుల్ పైన పి హెచ్ సి డాక్టర్ సుదీర్ రెడ్డి కి పిర్యాదు చేశారు. ప్రవేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న రాహుల్ పైన చర్యలు తీసుకోవాలని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు.

## గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణి

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మార్చి 20 (జనం సాక్షి ):
తుర్కపల్లి మండల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద 175 మంది పదవ తరగతి విద్యార్థులకు, రాంపూర్ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రం వద్ద 195 మంది పదవ తరగతి విద్యార్థులకు గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్ష పాడ్స్ ను సద్వినియోగం చేసుకొని ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలానికి ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాదాపురం మాజీ ఉపసర్పంచ్ సీత రాజు, నాయకులు భూసాని వెంకటేష్, జూకంటి శ్రీకాంత్ ,మహాదేవుని భాను ప్రకాష్, ఎరుకల శ్రీకాంత్, పనగట్ల శ్రీకాంత్, గుంటి సాయి, పులొల్ల లక్ష్మీకాంత్, భాస్కర్ ,శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రయోజనమే బిఆర్ఎస్ అభిమతం మండల రైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ

మర్రిగూడ, మార్చ్20, జనం సాక్షి:



తెలంగాణ ప్రయోజనమే టిఆర్ఎస్ అభిమతం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అనిమాజీ మండల రైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు, తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక పదవులను గడ్డి పోసలాగా విసిరేసి తెలంగాణ ప్రయోజనమే జీవిత లక్ష్యంగా తలచిన మహా నాయకుడు కే.సీ.ఆర్ పార్టీ స్థాపించిన నాటి నుండి బీఆర్ఎస్ కు గెలుపోటములు వెన్నుపోట్లు కొత్తేమీ కాదని కెసిఆర్ ఫోటోతో గెలిచి అన్ని అధికారాలు అనుభవించి పార్టీని వీడిపోతున్న నాయకులతో పార్టీకి ఎలాంటి ముప్పు లేదని తెలంగాణ ప్రజలు ఎప్పుడు కేసిఆర్ వెన్నంటే ఉంటారని ఆయన అన్నారు, తెలంగాణలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వక ఒకవైపు వేసిన పంటలకు నీరు అరకొర విద్యుత్ సరఫరాతో కాలిపోతున్న మోటర్లు మరొకవైపు తెలంగాణ రైతాంగాన్ని నడ్డి విరిచే ప్రయత్నం జరుగుతుందని ఆయన అన్నారు, అధికారంలోకి రావడం కోసం నోటికి వచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడం లో విఫలం చెంది కేసీఆర్ చేసిన అభివృద్ధిని జరగనట్టుగా చిత్రీకరిస్తూ కాలయాపన చేస్తున్న తీరుపై ప్రజలు అసహనానికి గురవుతున్నారని గమనించిన కాంగ్రెస్ మరియు బిజెపి ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ పార్టీని మారాలని లేకుంటే అనిచివేతలకు గురి చేస్తూ దివాళకోరు రాజకీయాలకు తెరతీస్తున్న విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజానీకం గమనిస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులే సత్తా చాటుతారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకు శ్రీరాములు గౌడ్ ,గోపీనాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాపోలు యాదగిరి, జంపాల జయ ప్రసాద్, కుక్కల మహేందర్ ,మల్లేష్, కొండాపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో పోషణ పక్షం సమావేశం

### పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి సిడిపిఓ ఉదయ

కొండమల్లేపల్లి మార్చి 20 జనం సాక్షి :



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సెక్టార్ లెవల్ లో పోషణ పక్షంలో భాగంగా బుధవారం సిడిపిఓ ఉదయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులు బాలింతలు గర్భిణులకు వంద శాతం పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపాన్ని అధిగమించాలని ప్రభుత్వం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు మూడు సంవత్సరాలలోపు పిల్లలలో బ్రెయిన్ పెరుగుదల శారీరక అభివృద్ధి ఎలా జరుగుతోందని అందుకు మన ఇంట్లో తల్లుల పాత్ర, చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత వాటిలో ఉండే పోషక విలువల గురించి తెలిపారు అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పర్తి రాధా మాట్లాడుతూ ఎండాకాలం కాబట్టి పిల్లల పౌష్టికారం మంచినీరు అంగన్వాడి సెంటర్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు గిరిజ, జయేందర్, సురేష్, కోటేష్, అంగన్వాడీ టీచర్స్ కోట్ల శోభ, బి జ్యోతి, మాణిక్యమ్మ, వెంకటమ్మ సెక్టార్ పరిధిలోని టీచర్లు, ఆశా వర్కర్లు, సంఘ బంద సభ్యులు, గర్భిణీలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుద్య కార్మికుల వేతనాలు అందివ్వాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

రామన్నపేట, మార్చి 20 (జనంసాక్షి)



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు పెండింగ్ వేతనాలు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లయిస్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో సూపరిండెంట్ డా.వీరన్నకు వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జి.వో ప్రకారం 15600 రూ .అందివ్వాల్సి ఉండగా ఏజన్సీ నిర్వాహకులు కేవలం 11500రూ. మాత్రమే అందివ్వడం జరుగుతుంది. మిగతా వేతనం అందించడంలేదని అన్నారు. ఖాళీగా ఉన్న పారిశుద్య కార్మికులను భర్తిచేయాలని. యూనిఫాం,షూ అందివ్వాలని అన్నారు. పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు,జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,బందెల భిక్షం,పారిశుద్య కార్మికులు భింపాక నాగేశ్వర్,నారపాక రాజ్ కుమార్,గాదె యాదమ్మ,శేఖర్,యాదమ్మ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

సూర్యాపేట ప్రతినిది (జనంసాక్షి):



రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట వన్ టౌన్ ఎస్ఐ లోకేష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు.సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని నిశితంగా గమనించాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్యామ్, రాంబాబు,రమేష్ ,రవి నాయక్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉపాధ్యాయ నియామక పరీక్షల కొరకు సూర్యాపేట, జనగాం జిల్లాలకు చెందిన 100 మంది షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులకు వచ్చే నెల 3 నుండి జూన్ 2 వరకు రెండు నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణను తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.లత, ఎస్సీ స్టడీ సర్కిల్ సూర్యాపేట హానరరీ డైరెక్టర్ సిహెచ్.రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈడీ లేదా బీఈడీ ఉత్తీర్ణులై, టెట్ నందు అర్హత కలిగిన షెడ్యూల్డ్ కులముల అభ్యర్థులు ఈనెల 26 వరకు టీఎస్ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ నందు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 12 నుండి ప్రారంభమైనట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 9989129935 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఇంటిలోకి దూసుకొచ్చిన కారు

మర్రిగూడ, మార్చ్ 20, జనం సాక్షి:



మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో మారగోని వెంకటయ్య ఇంటిలోకి TS05EF 2727 గల హొండా సిటీ కారు అదుపుతప్పి దూసుకు వచ్చింది, ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న లపంగి యశ్వంత్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు, ప్రమాదంలో ఇంటి ముందు ఉన్న కరెంట్ స్తంభం, రేకులు, రెండు బైకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి, సుమారు 1,50,000 ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది , ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం అయింది, అతివేగమే ఈ ప్రమాదానికి కారణంగా తెలియ వస్తుంది.

## వ్యక్తిపై దాడి కేసు నమోదు

మేళ్లచెరువు( జనం సాక్షి న్యూస్ )



వ్యక్తిపై దాడి జరిగి కేసు నమోదైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై పి. పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గోపి శెట్టి శంకర్ అతని కుమారుడు మణి చింతలపాలెం మండలం కిష్టాపురానికి చెందిన షంషద్ పై గొడ్డలితో దాడి చేయడంతో షంషద్ తలకు తీవ్రగాయం కాగా కోదాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.బాధితుడు షంషద్ మేళ్లచెరువు శివాలయం ఎదురుగా ఓ గాలి మిషన్ నడుపుతున్నట్లు తెలిసింది. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నిరుపేద విద్యార్థులకు అండగా ఏహెచ్ఆర్ ఫౌండేషన్

చింతలపాలెం (జనంసాక్షి)



సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో ఏహెచ్ఆర్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవంలో భాగంగా అరుణోదయ హైస్కూల్లో ఏహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అన్నపురెడ్డి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు సుమారుగా 50 మందికి వాళ్ల నాన్న అన్నపురెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి(మాజీ డిసి చైర్మన్)చేతుల మీదగా రెండో విడత స్కూల్ ఫీజ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది,వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం ఇంకా కొంతమంది నిరుపేద విద్యార్థులకు అవకాశం కల్పిస్తాం.ఈ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పల్లెర్ల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ నిరంజన్,చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు దొంగల కార్తికే యాదవ్,మేళ్లచెరువు మండల సిపిఐ కార్యదర్శి వడ్డపు సైదులు,చింతకుంట్ల శాంతారెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కు ఘన సన్మానం ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముద్దం నరసింహ గౌడ్



%ఱ్రిగూడ, మార్చ్ 20, జనం సాక్షి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముద్దం నరసింహ గౌడ్ ఘనంగా సన్మానించారు, బుధవారం గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రైనేజీపై అక్రమ కట్టడం.. తొలగించిన సిబ్బంది..

**- అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు ఈవో మహేష్..**



బూర్గంపహాడ్ మార్చి 20 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకలో నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీపై అక్రమ కట్టడం చేపట్టగా పంచాయతీ అధికారులు బుధవారం ఆ నిర్మాణాన్ని తొలగించారు. సారపాకలోని గాంధీనగర్లో ఓ ఇంటి వద్ద డ్రైనేజీపై అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో ఈవో కంది మహేష్ వెంటనే స్పందించి పంచాయతీ సిబ్బందిని అక్కడకు పంపించి అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. పంచాయతీ పరిధిలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**- కుటుంబానికి అండగా బాల్యమిత్రులు**

బూర్గంపహాడ్ మార్చి 20 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం బోరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిర్లా రాంబాబు ఇటీవల మరణించడంతో బాల్యమిత్రులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. పదోతరగతి వరకు తమతో కలిసి చదువుకుని అకాలంగా మృతిచెందిన స్నేహితుని కుటుంబానికి రూ. 15,500 ఆర్థిక సాయం అందజేశారు. బిల్లా రాంబాబు బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003%--%04 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివారు. రాంబాబు మృతిచెందాడన్న విషయం తెలుసుకుని స్నేహితులు తమ వంతు హార్దిక సాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు, ఇతర మిత్రులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది లాంటిది - ఐటి డిఎ పిఓ

**- ఓటు నమోదు చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచండి**

**- మనిషికి ఆక్సిజన్ ఎంత ముఖ్యమో ప్రజాస్వామ్యానికి ఓటు అంతే ముఖ్యం**

**- ఓటు వేయండి ప్రజాసామాన్ని కాపాడండి**






మణుగూరు, మార్చి 20 (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని మణుగూరు మండల తహసిల్దార్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో. రిటర్నింగ్ ఆఫీసర్ ఐ డి డి ఏ పి ఓ ప్రతీక్ జైన్, డిఎస్పి రవీందర్ రెడ్డి , జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారం చేపట్టి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది మనం వేసే ఓటు నిష్పక్షపాతంగా నిజాయితీగా స్వేచ్ఛగా ఓటు వేయాలని ఐటిడిఏ పిఓ అన్నారు. మనం వేసే ఓటు పైనే మన పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు వీలైనంత ఎక్కువ శాతం ఓటింగ్ వేసి ప్రజాస్వామ్యంలో ఓటు విలువను పెంచాలన్నారు. డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటును ఎలాంటి ప్రలోభాలకు ఒత్తిడిలకు లోనవ్వకుండా నిజాయితీగా, స్వేచ్ఛగా ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత విలువైనది. అలాంటి ఓటు వేసి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. ఈ ర్యాలీలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సిఐ సతీష్ కుమార్, అశ్వాపురం బయ్యారం సిఐలు మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం తాహసిల్దార్ లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులు జర్నలిస్టులు విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్స్ ప్రాబ్లం... నిలిచిన బ్యాంకు సేవలు

**బ్యాంకు ముందు గంటల తరబడి వేచి చూస్తున్న ఖాతాదారులు**



దేవరకొండ మార్చి 20 జనంసాక్షి
దేవరకొండ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖలో సిగ్నల్స్ సమస్య వల్ల ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బుధవారం సిగ్నల్స్ లేకపోవడంతో లావాదేవీలు నిలిచిపోయాయి.దీంతో దూరప్రాంతాల నుంచి బ్యాంకుకు వచ్చిన వారు నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గంటల తరబడి బ్యాంకు కు సిగ్నల్స్ రాకపోవడంతో రైతులు, ప్రజలు,వ్యాపార సంస్థల యజమానులు, పడరని పాట్లు పడుతున్నారు. మరి కొంతమంది ఖాతాదారులు అయితే ఏ క్షణమైనా బ్యాంకు సేవలు అందుబాటులోకి వస్తాయని బ్యాంకు ముందు గంటల తరబడి వేచి చూస్తున్నారు. సమస్య పునవృతం కాకుండా చూడాలని, ఒకవేళ సమస్య తలెత్తితే గంటల తరబడి కాకుండా వెంటనే పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఐటిఐ లో ఆధునిక సాంకేతిక కేంద్రం నిర్మాణానికి స్థలం పరిశీలన..

మణుగూరు.మార్చి 20 (జనంసాక్షి):
మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం కోసం టాటా కంపెనీ రిప్రెసెంటేటివ్ బసవరాజు బృందం బుధవారం. స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఐటీఐ కళాశాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం తీసుకున్న నిర్ణయం లో భాగంగా ప్రభుత్వ ఐటిఐ లో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేయడానికి కావలసిన వసతుల గురించి చర్చించారు. రోజురోజుకు పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో టాటా కంపెనీ తో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు కావలసిన స్థలం పర్యవేక్షించారు. ఏజెన్సీ విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బి ప్రభాకర్, ట్రైనింగ్ అధికారి జి రవి, ఏటీఓ లు ఎం. శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.



# డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) కవాతు

**మత ఘర్షణలు,శాంతిభద్రత సమస్యలు,ఎలాంటి అవాంఛనీయ ఘర్షణలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిపితే ఉపేక్షించేది లేదు**

**ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి..**

**దేవరకొండ డీస్పీ గంట గిరి బాబు**



దేవరకొండ జనంసాక్షి మార్చి 20
రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పట్టణాల్లో,గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు ఇబ్బందులు కలగకుండా దేవరకొండ పట్టణ కేంద్రంలో బుధవారం డీఎస్పీ గంటా గిరిబాబు, కేంద్ర బలగాల డిఎస్పి మరియూ బెటాలియన్ ఇన్చార్జి భాటియా ఆధ్వర్యంలో పోలీసుల కవాతు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి గిరి బాబు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలానుసారం రానున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా కేంద్ర బలగాలు మరియు దేవరకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, టిఎస్ఎస్పి పోలీస్ సిబ్బందితో కవాతు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,ఎన్నికలలో మత ఘర్షణలు, శాంతిభద్రత సమస్యలు, ఎలాంటి అవాంఛనీయ ఘర్షణలు, చట్టా వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చూస్తామన్నారు. రాజకీయ పార్టీల నేతలు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో, ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్నికలు నిర్వహించడం తమ కర్తవ్యమని అన్నారు.ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసులు రక్షణ కల్పిస్తున్నారని, చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించినా వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజల అవగాహన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది 54 మంది తో పాటు దేవరకొండ సీఐ నరసింహులు , డిండి సీఐ సురేష్ బాబు , దేవరకొండ ఎస్సై రమేష్, నేరేడుగుమ్ము ఎస్సై సతీష్,మరియు 15 మంది సివిల్ కానిస్టేబుల్స్, సివిల్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాయం వంశీయుల రాణాసూరుడు జాతర ప్రారంభం

### -నడిమిగూడెం గ్రామంలో అత్యంత వైభవంగా రణాసురుడు జాతర



ఆళ్లపల్లి మార్చి20 (జన సాక్షి) పాయం వంశీయుల ఆరాధ్య దైవం రణాసురుడు జాతర అత్యంత వైభవంగా మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామపంచాయతీలో జరుగుతుంది .ఈ సందర్భంగా బుధవారం రణాసురుడు దేవర గుట్ట నుండి గర్భగుడికి తీసుకొస్తారు . గురువారం దేవర గుట్ట నుండి వనదేవతను గర్భగుడికి డప్పు, గిరిజన సంప్రదాయాలతో ఆలయ పూజారులు చేరుస్తారు. నిండు జాతర ప్రారంభం అవుతుంది. జాతర సందర్భంగా 8 మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతుంది .ఈ కార్యక్రమంలో తలపతులు, వడ్డేలు, పాయం వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ జాతరకు మహబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం , ములుగు తదితర జిల్లాల నుండి అధిక సంఖ్యలో పాల్గొంటారు.



## బోడాయికుంట అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ విద్య పై అవగాహన సదస్సు

ఆళ్లపల్లి మార్చి 20( జనం సాక్షి) బోడాయికుంట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లులకు పోషకాహార ప్రీస్కూల్ విద్య పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్షరా భ్యాసం పిల్లలకు చేయించారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ విజయ కుమారి, పాఠశాల ఉపాధ్యాయురాలు సమ్మక్క ,ఏ డబ్ల్యూ టిసుశీల గ్రామస్తులు పాల్గొన్నారు.



### ముకుంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## పేద మహిళలకు చీరల పంపిణీ..

**ఖమ్మం అర్బన్, మార్చి 20 (జనంసాక్షి):** గత పది సంవత్సరాలు నుండి ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోంది అని ముకుందా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు చెరుకూరి రాజీ అన్నారు. ఈరోజు ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో ప్రకాష్ నగర్ ఏరియాలో ఆచార్య జయశంకర్ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుపేద మహిళలకు సుమారు 200 మందికి చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముకుందా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు చెరుకూరి రాజి మాట్లాడుతూ ట్రస్టు పెట్టిన నాటినుండి ఎవరి సహాయ సహకారాలు లేకుండా నా సొంత ఖర్చులతో పేదవారిని ఎంతోకొంత ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది గతంలో నిత్యవసర వస్తువులు చదువుకున్న పిల్లలకు పుస్తకాలు మరియు మహిళలకు ముగ్గులు పోటీలు ఈరోజు నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. నాకు భగవంతుడు ఇచ్చిన దాంట్లో ఎంతోకంత పేదలకు సహాయం చేయడం నాకెంతో ఇష్టం అందుకనే ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అలాగే మా నాన్నగారు శ్రీరాములు గారు స్వర్గస్తులై ఈరోజుకి నాలుగు సంవత్సరాలు పూర్తయింది నాలుగో వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆయనకు ఆత్మ శాంతి కలగాలని ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నెన్నో చేయాలని మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని ఇక్కడికి వచ్చిన పెద్దలందరూ నన్ను దీవించాలని ఆమె కోరారు. భవిష్యత్తులో కూడా ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఉందని పేదవారు ఎక్కడ ఉంటారు అక్కడ అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర వస్తువుల దానాలు ఇలాగే వస్త్ర దానాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ గంగాధరం తిలక్, కొప్పెర ఉపేందర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా సూర్యం, పత్తిపాక శ్రీను, నున్న కృష్ణప్రియ, ఎర్రం స్వరూప, రాజీ అమ్మగారు ఆదిలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, షేక్ హీమామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులను కలిసిన రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం



టేకులపల్లి, మార్చి 20 (జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు, డి సి ఎస్ ఓ రుక్మిణి దేవి, జిల్లా డిఎం త్రినాథ్ బాబు లను బుధవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా అధికారులు కూడా నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ,కె ఈశ్వరమ్మ , ఇ చిన్నక్క , జి హేమచందర్, ఏ సంతులల్, బి బాలు, పి పాపయ్య బి వెంకటేశ్వర్లు , కె నాగేశ్వరావు ఎల్ బావు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసి గ్రామాల్లో పౌష్టికాహారం అందించండి

### - ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో పర్యటించిన ఎంపీఓ



పినపాక, మార్చి 20(జనం సాక్షి): వలస ఆదివాసి గ్రామాలలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో స్థానిక సెక్రటరీ అరుణ శ్రీ తో కలిసి పర్యటించి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. వలస ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అక్కడ గల అంగన్వాడి పాఠశాలను సందర్శించి, ఆ అంగన్వాడి పాఠశాల ఉప్పాక పంచాయతీ పరిధిలో ఉండటంతో అక్కడ బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో బాలామృతం, పాలు, గుడ్లు తెప్పించి వారికి అందించారు. గ్రామానికి చాలా దూరంలో ఉంటూ వలస ఆదివాసులు పడుతున్న ఇబ్బందులను గమనించారు. అక్కడ ఉన్న మూడు పంపులు సైతం పాడయిపోయి నిరుపయోగంగా ఉన్నాయని వారికి తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ సమస్యపై అటవీ శాఖ అధికారులతో మాట్లాడతానన్నారు. అంగన్వాడీలో చదువుతున్న పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. గ్రామంలో వెంటనే బ్లీచింగ్ పనులు చేపట్టారు. ఇంతవరకు తమ గ్రామాలకు వచ్చిన అధికారి లేడని తమ సమస్యలు వినే నాథుడే లేడని వచ్చిన అధికారికి ఆదివాసీలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అంగన్వాడి టీచర్ సత్యవతి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు ముడివి రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుడు, స్ఫూర్తి ప్రదాత ఠానూ నాయక్



ఖమ్మం మార్చి 20, (జనం సాక్షి): వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠానూ నాయక్ అమరుడు , భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని , భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన ఠాను నాయక్ స్ఫూర్తితో ... ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే ఘన నివాళి అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ . నజీమా , కో కన్వీనర్ జంగిపల్లి రవి , ఎల్ హెచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , సీనియర్ ఉద్యమకారులు బట్టు రాజేందర్ లు కొనియాడారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బా నో తు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బుధవారం ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో ఠాను నాయక్ వర్ధంతి పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి , ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ పుట్టకముందే ఆ భావజాలం మేరకు విప్లవ వాదిగా మారిన లంబాడి గిరిజన బిడ్డ ఠానూ నాయక్ ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం కాలంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ... తన లంబాడి గిరిజన ప్రజలను ఏకం చేసి.. ఆనాటి దేశ్ ముఖ్ లు , రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.ఠానూ నాయక్ యావత్ కుటుంబం ఈ ఉద్యమంలో పాలు పంచుకొని తమ జీవితాలను సార్థకం చేసుకున్నారని పేర్కొన్నారు. నేటి అనేక సామాజిక రుగ్మతలకు , సమస్యలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు , ఠానూ నాయక్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి దేశ్ ముఖ్ గుండాల చేతిలో హతమైన ఆయన ఎప్పటికీ అమరుడే అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో , ఆయన విగ్రహాలను ప్రతి తండాలలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, రవికుమార్, హరి ,శ్రీను , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో సామూహిక శ్రీమంతం కార్యక్రమం



పినపాక, మార్చి (జనం సాక్షి): అంగన్వాడీల్లో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తున్నామని పినపాక సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి తెలియజేశారు. బుధవారం పినపాక మండలం బెస్త గూడెం అంగన్వాడి పాఠశాలలో సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు. అంగన్వాడీల్లో అందజేసే గుడ్లు, పాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. యోగా తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.



# అమరుడు, స్ఫూర్తి ప్రదాత ఠానూ నాయక్

ఖమ్మంటౌన్, మార్చి20(జనంసాక్షి)
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠానూ నాయక్ అమరుడు , భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని , భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన ఠాను నాయక్ స్ఫూర్తితో ... ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే ఘన నివాళి అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ . నజీమా , కో కన్వీనర్ జంగిపల్లి రవి , ఎల్ హెచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , సీనియర్ ఉద్యమకారులు బట్టు రాజేందర్ లు కొనియాడారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బా నో తు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బుధవారం ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో ఠాను నాయక్ వర్ధంతి పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి , ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ పుట్టకముందే ఆ భావజాలం మేరకు విప్లవ వాదిగా మారిన లంబాడి గిరిజన బిడ్డ ఠానూ నాయక్ ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం కాలంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ... తన లంబాడి గిరిజన ప్రజలను ఏకం చేసి.. ఆనాటి దేశ్ ముఖ్ లు , రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.ఠానూ నాయక్ యావత్ కుటుంబం ఈ ఉద్యమంలో పాలు పంచుకొని తమ జీవితాలను సార్థకం చేసుకున్నారని పేర్కొన్నారు. నేటి అనేక సామాజిక రుగ్మతలకు , సమస్యలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు , ఠానూ నాయక్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి దేశ్ ముఖ్ గుండాల చేతిలో హతమైన ఆయన ఎప్పటికీ అమరుడే అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో , ఆయన విగ్రహాలను ప్రతి తండాలలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, రవికుమార్, హరి ,శ్రీను , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సప్త కళా సమ్మేళనం బ్రోచర్ విడుదల

ఖమ్మంటౌన్,మార్చి20
(జనంసాక్షి)



ఈ నెల 24న ఫైర్ ప్రార్ధవికపండు ఎంటర్టైన్మెంట్ వారి సమర్పించు సప్త కళా సమ్మేళనం మార్చి 24న ఆదివారం నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన బ్రోచెర్ను ఈరోజు నిర్వాహకులు ఫైర్ రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు కళాసారది డాక్టర్ నాగ బతిని రవి, డాక్టర్ వేల్పుల విజేత విచ్చేసి బ్రోచర్ను విడుదల చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలను కళాకారులను ప్రోత్సహించడానికి ఖమ్మం కళాపరిషత్ వారు ఎప్పుడు ముందంజలో ఉంటారని అని అన్నారు అదేవిధంగా ఫైర్ రవి అనే కళాకారుడు చిన్నప్పటి నుంచి చాలా కష్టపడి పైకి వచ్చాడని ఇలాంటి కళాకారులను ప్రోత్సహించడం మా బాధ్యత అని ఈ సందర్భంగా వారు కొనియాడారు అదే విధంగా మార్చి 24 ఆదివారం జరగబోయే సప్త కళా సమ్మేళనంనకు ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రజలు, కళాకారులు, కళాపోషకులు, అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరినారు.



## ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో జాబ్ డ్రైవ్

ఖమ్మం అర్బన్,మార్చి 20 (జనంసాక్షి)
స్థానిక ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్లేసెమెంట్ సెల్ & టి ఎస్ కే సీ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ డ్రైవ్ లో హెటిరో కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ పాల్గొని ఇంటర్వ్యూ ద్వారా 18 మంది విద్యార్థులను ఎంపిక చేయటం జరిగింది. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. మహమ్మద్ జాకీరుల్లా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డా. బి. వెంకటేశ్వర రెడ్డి, టి. జీవన్ కుమార్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా. రమా సత్యవతి, టి ఎస్ కే సీ కోఆర్డినేటర్ పి. అనురాధ, ప్లేసెమెంట్ సెల్ కన్వీనర్ డా. వి. సాంబశివరావు, అధ్యాపకులు మహేష్, టాస్క్ జిల్లా కోఆర్డినేటర్ దినేష్, హెటిరో కెమికల్స్ హెచ్ ఆర్ పర్సనల్ ప్రసాద్, మెంటార్ వేలాద్రి పాల్గొన్నారు.

### పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం రూరల్,మార్చి20(జనంసాక్షి)
నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. నాయుడుపేట మైదానంలో జరుగుతున్న ఈ పోటీలను నాయుడుపేట యూత్ బాధ్యులు జి.సాయి, పి.సాయి, ఏసు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాం లో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడం జరుగుతోందని హామీ ఇచ్చారు. ఇందుకోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి నాయక్, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, అజ్మీరా కిశోర్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ కాంక్రీట్ వర్క్‌కు శంకుస్థాపన

చింతకాని ,మార్చి 20 (జనంసాక్షి)



మండల పరిధిలోని నాగులవంచ గ్రామం లో నూతనంగా నిర్మించిన. శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం కు నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో 2 లక్షల వ్యయం తో సిమెంట్ కాంక్రీట్ వర్క్ కు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, నాగులవంచ గ్రామ గజగిరి లక్ష్మి నరసింహ స్వామి మరియు శ్రీ కోదండ రామాలయ గుడి చైర్మన్ నారగని శ్రీనివాసరావు , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,ఆలయ కమిటీ చైర్మన్ బైరు శ్రీరాములు, ముత్తినేని వెంకటేశ్వర్లు, వెచ్చ మంగయ్య, యలపెల్లి చిన్న అప్ప రావు, కభం నాగేశ్వరావు, గ్రామ గౌడ్ సంఘం పెద్దలు బైరు రామ్మూర్తి,అనగాని వెంకటేశ్వర్లు, అనగాని యలయ్య, అనగాని శ్రీను, యేసు గోపయ్య,బైరు వేంకటేశ్వర్లు, మంద స్వామి , అంబాలవెంకన్న, కందిమల్ల చిన్న వెంకటేశ్వర్లు, అనగాని వీరబాబు, కాందిమల్ల పెద్ద పుల్లయ్య, చిన్న పుల్లయ్య, కంది మల్ల కాషాయ్య,అనగాని వీరబాబు,మంద భాస్కర్, గ్రామ పెద్దలు ,కంభం నాగేశ్వరరావు గురజాల జయకుమార్ గౌడ సంఘం సభ్యులు, గౌడ యువకులు తదితరులు పాలగోన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మతోన్మాదానికి, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి

### రాష్ట్ర కార్యదర్శి- కోలా లక్ష్మీనారాయణ

ఖమ్మం బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి)



భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 15 నుండి 30 వ తారీఖు వరకు వర్ధంతి వారోత్సవాలను జరిపే క్రమంలో ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. హిందూ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం ప్రజలందరూ సమానత్వపు జీవితం జీవించాలని, బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు కామ్రేడ్ భగత్ సింగ్, కామ్రేడ్ రాజ్ గురు, కామ్రేడ్ సుఖదేవులు అన్నారు. వారి స్ఫూర్తి ఈ దేశానికి అవసరం అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ పోరాట స్ఫూర్తితో యువతరం దేశంలో రోజురోజుకు పెరుగుతున్న హిందూ మతోన్మాద పాసిస్టు విధానాలకు, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని, అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలకు విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద బీజేపీ పార్టీకి ఫాసిస్టు నరేంద్ర మోడీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) కామేపల్లి మండల కార్యదర్శి కోలా దర్గయ్య, కోటి, పాష, నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

## ఖురాన్ తోనే మానసిక ప్రశాంతత : ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్

ఖమ్మం టౌన, మార్చి20(జనంసాక్షి)
పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదవడం.. నేర్పడం.. ఆచరించడం.. ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలుపెడతాడో.. అప్పుడు సమాజంలో ఏ సమస్యలు తలెత్తబోవని, తద్వారా అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తరావీహ్ నమాజ్ ద్వారా తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన ఖత్మే ఖురాన్ వేడుకలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలు ఖురాన్ ను ప్రేమించడం.. గౌరవించడం గురించి నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని గుర్తు చేశారు. మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమని ఆయన అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ అల్లా పై విశ్వాసం తో జీవించడం నేర్చుకోవాలన్నారు. ఇస్లాం ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు.. మరో పది మందికి చేరవేయాలని సూచించారు. తమ పక్కన ఉండే పొరుగువారి ఆకలి ని తీర్చమనే గొప్ప మానవతను చాటి చెప్పిందే ఇస్లాం అన్నారు. అందుకే ఇస్లాం ను ఇతరులు చూసి నేర్చుకునే విధంగా ముస్లింలు ఆచరణ ఉండాలని హితవు పలికారు. అంతకు ముందు జరిగిన ఇఫ్తార్ విందు కు నగర నలుమూలల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## జర్నలిస్టుల పై పెట్టిన కేసు కొట్టివేత

ఖమ్మం అర్బన్,మార్చి20(జనంసాక్షి)
ఖమ్మం పట్టణం నకు చెందిన సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ తో పాటు మరో ముగ్గురు పై నమోదు అయిన కేసులో సరైన సాక్షలు లేనందున నిర్దోషులు గా విడుదల చేస్తూ ఖమ్మం మూడవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వినుకొండ మాధవి బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మాటేటి కిరణ్ కుమార్ 2021 మార్చి 14వతేదీన ఖమ్మం మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లో జర్నలిస్టులపై పిర్యాదు చేయగా ,జర్నలిస్టులపై సెక్షన్ 120(బి)505(1)(బి)(సి)(2) ఐపిసి ప్రకారం కేసులు నమోదు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి పైవిధంగా తీర్పు చెప్పారు.

# స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

## ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం అభినందనీయం

## రక్తదానం చేసిన వారందరికీ ధన్యవాదాలు



ఖమ్మం టౌన్, మార్చి20(జనంసాక్షి)
స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో ఆపద , విపత్తు సమయాల్లో ప్రజలు ఆదుకోవడంలో కూడా యువత ముందుండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పున్న వెంకటేశ్వరరావు యువతకు పిలుపునిచ్చారు.స్థానిక సుందరయ్య భవనంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజగోదు సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా ఉచిత బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా భగత్ సింగ్ ,రాజ్ గురు సుఖదేవుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య ఉపేందర్ నాయక్ అధ్యక్షుడు జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువకులు ముఖ్యంగా టెర్రరిజం వైపు కొట్టుకుపోతున్నారని, అన్ని అంశాలను డబ్బు చుట్టూ తిప్పుతూ డబ్బులు సంపాదించడమే జీవిత లక్ష్యంగా పని చేస్తున్నారని, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పక్క వారిని పట్టించుకోవడమే మర్చిపోతున్నారని , అందుకే యువత స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందున్ననలని ఆయనే సందర్భం గా పిలుపునిచ్చారు. ఆరోజు భగత్ సింగ్ కూడా సామ్రాజ్యవాదులు వ్యతిరేకంగా పోరాటంలో యువతలందరినీ కలుపుకొని వచ్చి తెల్లదొరలను తరిమికొట్టే దానికి ఆయన జీవితాన్ని త్యాగం చేశాడని ఆయన కోరుకున్న నిజమైన సమాజం రావాలంటే యువత పరుల కోసం పనిచేయాలని స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బివికే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత పేదవాడు పడుతుండే వాళ్ళందరి సక్రమమైన మార్గంలో పెట్టడానికి, సమాజం కోసం పని చేయడానికి పురుగులుపేందుకు డివైఎఫ్ఐ ప్రయత్నం చేస్తుందని శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యంగా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న రక్తదానం అందరి దృష్టిని ఆకర్షిస్తుందని డివైఎఫ్ఐ చేస్తున్న ప్రయత్నం మంచిదని దీన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆయన సందర్భంగా కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా ఉండడం, వివిధ సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం డివైఎఫ్ఐ చేస్తున్న మంచి పనులను సందర్భంగా గుర్తు చేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న భగత్ సింగ్ నేటి వరకు 2934 మందికి రక్తదానం చేసినట్టు ఆయన తెలియజేశారు. డివైఎఫ్ లో అడిగిన వెంటనే రక్తనాళం చేసిన అందరికీ అని సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తు లో మరింత మందికి సాయం చేసేందుకు ఈ భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ఈ ఉచిత బ్లడ్ టెస్టింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి తెలియజేశారు. ఈ టెస్టింగ్ ద్వారా గ్రూపు తీసుకొని అవసరమైనప్పుడు వారికి ఫోన్ చేసి రక్తం అందిస్తామని ఆయన సందర్భంగా తెలియజేశారు. నెటి యువత భగత్ సింగ్ , రాజ్ గురు,సుఖదేవుల మార్గంలో నడవాలని అనే సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి రమేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి శివం నారాయణ, ఎన్నారై అసోసియేషన్ జిల్లా కార్యదర్శి స్వరూప రాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పొనుగుల సుధాకర్, డివైఎఫ్ఐ నాయకులు జక్కంపూడి కృష్ణ, తోటనరేష్ రెడ్డి, పోలేపల్లి శరణ్య, బడా శభాష్ రెడ్డి, హుస్సేన్ రావు, సునీల్, సాయి, జేమ్స్, గుమ్మడి బిక్షం,దుర్గాప్రసాద్ వెంకన్న రవితేజ వీరభద్రం నరేష్ రెడ్డి ,సుధాకర్, శ్రీహరి ,విజయ్ ,కృష్ణ, శ్రీకాంత్, ప్రేమ్ నవీన్, గోపాలకృష్ణ ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి





**కల్లూరు, మార్చి 20 (జనంసాక్షి):** కల్లూరు పట్టణానికి చెందిన ఇజ్జ గాని తిరుపతిరావు, వీరమ్మ దంపతుల కుమార్తె శిరీష, వైరా మండలం, గొండ్ల పాలెం కు చెందిన. బొడ్డు సంతోష్ ల నిశ్చయ తాంబూలాల వేడుక బుధవారం కల్లూరు లో జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కల్లూరు పట్టణానికి చెందిన బొడ్డు చిన్న నరసింహ సత్యవతి దంపతుల కుమార్తె బొడ్డు స్వరూప వివాహం వేంసూరు మండలం నకు చెందిన గోపి తోఇటీవల వివాహం జరిగింది. దీంతో కల్లూరు లోని వారి స్వగృహం లో నూతన దంపతులు స్వరూప గోపీలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, ఆలకుంట నరసింహారావు, పసుమర్తి చంద్రరావు ,భాగం ప్రభాకర్, బొల్లం రామారావు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ,కుటుంబ సభ్యులు బొల్లం ఉపేంద్ర గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, బొల్లం శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సాయి కుమార్ గౌడ్, బొల్లం మీసాల కృష్ణ, గౌడ్ ,బొల్లం వెంకటేశ్వరరావుగౌడ్, బొడ్డు స్వామిగౌడ్, యి జ్జ గాని నరసింహ, గౌడ్ ఇజ్జ గాని నారాయణగౌడ్, ఇజ్జ గాని తిరుపతిరావు గౌడ్ ఇజ్జ గాని సాయిరాం,గౌడ్ ,బొల్లం శంకర్ గౌడ్, బొల్లం చిన్న నరసింహగౌడ్, బొల్లం గోపాలరావు గౌడ్, గంధం వీరబాబు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బోజడ్ల పుల్లారావు ఎన్నిక

మధిర ఆర్సి, మార్చి20(జనంసాక్షి)
బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు ఈరోజు తో నామినేషన్ల పర్వం ముగియటంతో ప్రముఖ న్యాయవాది బోజడ్ల పుల్లారావు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమే అయింది. ప్రస్తుతం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న బోజడ్ల పుల్లారావు వివాద రహితుడు మరియు సౌమ్యుడు కావడంతోమరో మారు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బోజడ్ల పుల్లారావు ఎన్నిక కానున్నారు. బోజడ్ల పుల్లారావు బార్ అసోసియేషన్ అధ్యక్ష కాలంలో కొత్త కోర్టుల నిర్మాణానికి న్యాయవాదులతో కలిసి నిధుల మంజూరుకు బాగా కృషి చేశారు. కొత్త కోర్టుల నిర్మాణానికి నిధులు మంజూరైన సంగతి విదితమే.

# చర్లలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన

చర్ల ,మార్చి20 (జనం సాక్షి )
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు చర్ల మండలంలోనీ బుధవారం తిప్పపురం, R. కొత్త గూడెం గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వరి మరియు జనుము పంటలను రైతులతో కలిసి పరిశీలి%శీ%చడం జరిగింది. అందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడుతు వరి పంటలో కా%శీ%డం తొలుచు పురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50% %ూ్రా% ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచకారి చేయాలనీ లేదా కార్బో ఫ్యూరాన్ 3%+% గుళికలు ఎకరానికి 10కేజీలు వేసుకోవాలని రైతులకు సూచీ%శీ%చడం జరిగింది .అలాగే మండలలోనీ మిర్చి సాగు చేసిన రైతులందరూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అప్రమత్త%శీ%గా ఉండి కోసిన మిర్చి పంటను కాపాడు కో వాలని కోరారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బి సుధాకర్ రావు, ఏఈఓ కీర్తి, రైతులు పాల్గొన్నారు.



# లైబ్రరీకి ఇంజనీరింగ్ గేట్ పుస్తకాలు బహూకరించిన టెక్నికల్ ఇన్స్టిట్యూట్ యజమాని..

మధిర ఆర్ని, మార్చి20(జనంసాక్షి)
విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గేట్ కోర్సు కు సంబంధించిన విలువైన పుస్తకాలను బుధవారం మధిరకు చెందిన శ్రీ విజయ దుర్గ టెక్నికల్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మైలవరపు ఉమామహేశ్వరి మధిర గ్రంథాలయానికి అందజేశారు.విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గేట్ కోర్స్ కు సంబంధించిన మెకానికల్ గ్రూప్ ఎస్ పుస్తకాలను మధిర శ్రీ విజయదుర్గా టెక్నికల్ ఇనిస్టిట్యూట్, ప్రిన్సిపాల్ మధిర లైబ్రరీ కు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు ఆమెను అభినందించారు ఈ సందర్భంగా ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులు విజ్ఞానం కోసం గ్రంథాలయానికి వస్తూ ఉంటారని దానిలో పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ కూడా ఉంటే వారికి ఉపయోగపడుతుందని ఉద్దేశంతో హైదరాబాద్ ప్రముఖ సంస్థ నుండి ఈ మెటీరియల్ను సేకరించి గ్రంథాలయానికి ఇస్తున్నట్లు తెలిపారు. దీనితో గేటుకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఈ మెటీరియల్ బాగా ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. దాతలు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షలకు తయారయ్యే మెటీరియల్ను గ్రంథాలయాలకు అందజేస్తే బాగుంటుందన్నారు. దీనివలన పేద ప్రజలు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి గ్రంథాలయాలు ఉపయోగపడే విధంగా ఉంటాయన్నారు.



# కాంగ్రెస్ కు ఓటు వేస్తే అభయహస్తం కాదు భస్మాసురాస్త్రమే: సంకినేని, బూర

## బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సంకినేని వెంకటేశ్వరరావు, బూర నర్సయ్య గౌడ్

తుంగతుర్తి మార్చి 20 (జనంసాక్షి) :



కాంగ్రెస్ కు ఓటు వేస్తే అభయహస్తం కాదని భస్మాసుర హస్తామేనని బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని కలిసి ప్రారంభించి మాట్లాడారు. దేశం సుభిక్షంగా ఉండాలన్న అభివృద్ధి జరగాలన్న మోడీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే పంటలు, బోర్లు, చెరువులు, కుంటలు ఎండిపోతున్నాయని, కరెంటు కష్టాలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రానికి, దేశానికి ఉపయోగం ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ తో బంగారు భువనగిరిగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, భువనగిరి ఎంపీగా గతంలో నేను ఉన్నప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తన హయాంలో రూ.900కోట్లతో అభివృద్ధి కోసం నవరత్నాలు తీసుకువచ్చానని, కేంద్ర విశ్వవిద్యాలయం, ఎయిమ్స్, కుల సంఘాలకు భవనాలు, దండు మాల్కాపూర్ లో ఇండస్ట్రియల్ పార్కు, రూ.5 లక్షలతో నర్సన్న భీమా కుటుంబానికి ధీమా, జాతీయ రహదారులు అభివృద్ధి చేశానని, 24 గంటలు ఆన్ డ్యూటీ, ప్రజా క్షేమం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాప రవికుమార్, సంజీవరెడ్డి, గాజుల మహేందర్, దాయం ఝాన్సీరెడ్డి, పులిపంపుల సైదులు గౌడ్, కత్తుల నరేష్, మల్లెపాక సాయిబాబా, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, యాదగిరి, శ్యామ్, వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శుభకార్యంలో పాల్గొన్న ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి మార్చి 20 జనం సాక్షి :

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన జబ్బు వెంకటయ్య కలమ్మ ల రెండవ కుమార్తె రాణి రాముల వివాహ నిశ్చితార్థ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి దంపతులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,ఉట్కూరి వేమన్ రెడ్డి, ఎంపీటీసీ రమావత్ రాణి రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, ఏరుకొండ రాము, బోడ యాదయ్య ,మంగ్యా నాయక్, తోటపల్లి కిరణ్, పిల్లి కృష్ణ ,సునమోని యాదయ్య, మావిళ్ళ యాదయ్య ,జాల బుచ్చయ్య, ఏరుకొండ సైదులు, మావిళ్ళ శేఖర్, పిల్లి సత్యనారాయణ, మహేందర్ ,రమావత్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరందాసు గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం:సిఐటియు

నల్గొండటౌన్, మార్చి 20(జనంసాక్షి)

ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ తిరందాసు గోపి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డిలు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తిరందాసు గోపి7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన అనేక కార్మిక సమ్మె పోరాటాలలో ముఖ్యమైన పాత్ర నిర్వహించిన గొప్ప కార్మిక నాయకుడు తిరందాసు గోపి అని కొనియాడారు. కార్మిక చట్టాలను సాధారణ కార్మికులకు వివరించి కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడంలో చురుకుగా వ్యవహరించారని అన్నారు. ఆయన లేని లోటు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్మికోద్యమానికి తీరనిలోటని అన్నారు.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దవైన ప్రభుత్వ రంగ సంస్థలను అంగట్లో సరుకులాగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని చీలికలు పేలికలు చేయడానికి కుల మత ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతూ భావిద్వేగాలతో రాజకీయాలు చేస్తుందని వీటికి వ్యతిరేకంగా గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో విడుదల చేసిన కనీస వేతనాలు జీవోలను సవరించాలని కోరారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

### -రాపర్తి శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):



యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నిర్మలా హాస్పటల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ డిజిటల్ స్టూడియోను ప్రారంభించి మాట్లాడారు.ఫోటోగ్రఫీ రంగంలో మంచి ఆకర్షణీయమైన ఫోటోలు తీయాలని సూచించారు.మంచి నాణ్యతతో ఆల్బమ్స్ వీడియోస్ అందజేసి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు.ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా రాణించాలని, ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ఫోటోగ్రఫీ రంగంలో ముందుకు పోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు,స్టూడియో నిర్వాహకులు జగన్, మిక్సింగ్ పాషా, జానీ, సురేష్, వేణు, సంజీవ, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.


## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

### - రాపర్తి శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నిర్మలా హాస్పటల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జగన్ డిజిటల్ స్టూడియోను ప్రారంభించి మాట్లాడారు.ఫోటోగ్రఫీ రంగంలో మంచి ఆకర్షణీయమైన ఫోటోలు తీయాలని సూచించారు.మంచి నాణ్యతతో ఆల్బమ్స్ వీడియోస్ అందజేసి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు.ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా రాణించాలని, ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటూ ఫోటోగ్రఫీ రంగంలో ముందుకు పోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంత యువతీయువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రత్యేక పథకాలు, రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు,స్టూడియో నిర్వాహకులు జగన్, మిక్సింగ్ పాషా, జానీ, సురేష్, వేణు, సంజీవ, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.


## వృధా అవుతున్న మిషన్ భగీరథ శుద్ధ జలాలు

### పట్టింపులేని సంబంధిత అధికారులు రోజుల తరబడి ఇదే తంతు

### శుద్ధ జలాలు అందక ఇబ్బంది పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు



ఇదే తంతు జరుగుతున్న ప్రధాన పైపులైన్ ద్వారా లీకేజ్ జరిగి గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందక వేసవికాలం కావడంతో త్రాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలకు శుద్ధ జలాల అందించడంలో సంబంధి సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారు పెన్ పహాడ్ గ్రామంలోని చౌడమ్మ గుండ్ల వెనుక మిషన్ భగీరథ ప్రధాన పైప్లైన్ ఏర్పాటు చేసిన గ్యాస్ పైప్ వద్ద సుమారు త్రీ ఆస్పర్ వ్యవసాయ మోటర్ ఏవిధంగా నీటిని అందిస్తుందో అంతకంటే అధికంగా వాటర్ లీకేజ్ అవడం ఇంత జరుగుతున్న సంబందిత సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం ఈ లీకేజ్ ద్వారా కింది గ్రామాలకు త్రాగునీరు అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇలాంటి సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వృధా అవుతున్న మంచినీటి నివారణను ఆపేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు...

## తుంగతుర్తి లో18 మంది హిజ్రాల బైండోవర్..



తుంగతుర్తి మార్చి 20 (జనం సాక్షి):

ఈనెల 18న మండల కేంద్రంలో గ్రూపులుగా విడిపోయిన హిజ్రాలు డబ్బులు వసూలు చేసుకునే క్రమంలో గొడవలు జరిగి మెయిన్ రోడ్డు పై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వారిపై స్థానిక ఎస్సై పబ్లిక్ ప్లేస్ లో ప్రజలకు శాంతి విఘాతం కలిగించే విధంగా చేసినందుకు వారిపై కేసులు నమోదు చేశారు . ఈ సందర్భంగా 18 మంది హిజ్రాలను ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసినట్టు స్థానిక ఎస్సై ఏడుకొండలు తెలిపారు. పబ్లిక్ ప్లేస్ లో ప్రజలు ఇబ్బంది పడే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్టరీత్య చర్యలతో తెలిపారు.

## పెండ్లి పాకల గ్రామంలో మెడికల్ క్యాంపుకు మంచి స్పందన మెడికల్ ఆఫీసర్ ఉషారాణి

కొండమల్లేపల్లి మార్చి 20 జనం సాక్షి :

కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి మెడికల్ క్యాంపును నిర్వహించారు గ్రామంలో జ్వరం, దగ్గు, జలుబు, వంటినొప్పులు గల వారికి మలేరియా, డెంగ్యూ జ్వర పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు అందజేశారు100 మంది క్యాంపుకు హాజరుకాగా అందులో అవసరమయిన 35 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు ఈకార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ జబ్బార్, సిహెచ్ఒ అన్నమ్మ, హెచ్ఈఓ హవీల్ కుమార్, హెచ్ఎస్ రాణి, ఏఎన్ఎం తిరుపతమ్మ, స్వాతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు